# చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్

(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)

పెదకొదమగుండ్ల బ్రాంచి, డి.నెం.1-43/ఎ, మెయిన్‌రోడ్డు, రామాలయం ప్రక్కన, పెదకొదమగుండ్ల (గ్రా), కారంపూడి (మం), పల్నాడు జిల్లా-522614. ఫోన్: 9390478342

## ఈ-వేలం ప్రకటన

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9}

**ఋణగ్రహీత: 1) లక్ష్మీనరసింహ ఫెర్టిలైజర్స్**, యజమాని: ఈవూరి నరసింహారెడ్డి, తండ్రి: శౌరి రెడ్డి, R/o.చినగార్లపాడు (గ్రా), కారంపూడి మండలం-522437, పల్నాడు జిల్లా. **హామీదారు: 2) శ్రీ పిల్లి సైదులు, తండ్రి: వెంకటనారాయణ**, R/o.చినగార్లపాడు (గ్రా), కారంపూడి మండలం-522437, పల్నాడు జిల్లా. **తనఖాదారు: 3) శ్రీ ఈవూరి నరసింహారెడ్డి, తండ్రి: శౌరి రెడ్డి**, R/o.చినగార్లపాడు (గ్రా), కారంపూడి మండలం-522437, పల్నాడు జిల్లా.

మీలో నెం. 1 **చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్**, పెదకొదమగుండ్ల బ్రాంచి నుండి ఋణసౌకర్యము పొంది, **31-01-2024 నాటికి రూ.13,16,132.72/- (అక్షరాల పదమూడు లక్షల పదహారు వేల నూట ముప్పై రెండు రూపాయలు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీని, ఖర్చులు మరియు ఛార్జీలు చెల్లించుటలో విఫలమైనారు. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 యొక్క సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్** వారు దిగువ పేర్కొన్న వెబ్‌సైట్ / పోర్టల్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ వేలములో ఈ-వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

ఈ తదుపరి వివరించిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క రిజర్వుధరను **రూ.15,03,000/- (అక్షరాల పదిహేను లక్షల మూడు వేల రూపాయలు మాత్రమే)** గా నిర్ణయించడమైనది. దానికన్నా తక్కువకు ఆస్తి విక్రయించబడదు.

వేలములో పాల్గొనుటకు ఆసక్తిగల వ్యక్తులు ధరావత్తు సొమ్ముగా **రూ.1,50,300/- (అక్షరాల ఒక లక్ష యాభై వేల మూడు వందలు మాత్రమే) (రిజర్వుధరలో 10% ఉండాలి) అధీకృత అధికారి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, పెదకొదమగుండ్ల బ్రాంచి, పెదకొదమగుండ్ల, కోడ్: 7042, IFSC కోడ్: UBIN0CG7042** ద్వారా EFT / RTGS / NEFT TRANSFER ద్వారా అకౌంట్ నెం. **704211011100638** కు డిపాజిట్ చేయాలి. **ధరావత్తు సొమ్మును ది.26-03-2024 సా॥ 4.00 గం॥లలోపుగా జమచేయవలెను. (చివరి తేదీ వేలం తేదీకి కనీసం ఒక రోజు ముందు ఉండాలి)**

ఆసక్తిగల కొనుగోలుదారులు ధరావత్తు సొమ్మును చెల్లించిన తరువాత దిగువ పేర్కొన్న ఈ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పేరు నమోదుచేసుకొని యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకొనుటకు, డేటా అప్‌లోడ్ చేయుటకు, బిడ్ సమర్పించుటకు, సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఎటువంటి ఖర్చులేకుండా శిక్షణ పొందవచ్చును. ఆసక్తిగల కొనుగోలుదారులు ధరావత్తుసొమ్మును NEFT/ RTGS ద్వారా చెల్లించిన తరువాత పొందిన యూజర్ ఐడి/పాస్‌వర్డ్‌ను జాగ్రత్తగా వుంచుకొని, అధీకృత అధికారి నుండి పొందిన అనుమతుల మేరకు ఈ-వేలములో పాల్గొనవలెను.

**బిడ్డర్లు బిడ్‌ను మినిమం రూ.20,000/- నుండి గుణకాలతో వారి తదుపరి ఆఫర్లను పెంచుకోవచ్చును. ఆస్తిని ది.30-03-2024 న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల మధ్య వేలము** ముగించే వరకు / మూసేవరకు వెబ్ సైట్ **https://bankauctions.in/** (ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్) ప్రతి దానికి 5 నిమిషాల వ్యవధి పొడిగింపుతో ఈ-వేలము వేయబడును. బ్యాంక్ వారి అమ్మకపు పత్రము ధృవీకరణ ఆధారంగా వేలములో ఎవరు ఎక్కువ ధర/బిడ్ ఇవ్వజూపుతారో వారికే ఆస్తి అమ్మబడును.

చరాస్తి విషయంలో, సఫలీకృత బిడ్డరు కొనుగోలుదారు విక్రయం పూర్తి అయిన వెంటనే సేల్ ప్రైస్ మొత్తం వెంటనే డిపాజిట్ చేయవలసి ఉంటుంది. కనీసం బిడ్ గుణిజాలు అత్యధిక ధర/బిడ్‌ను ఆఫరు చేసిన బిడ్డరుకు ఆస్తి విక్రయించబడుతుంది. మరియు బ్యాంకు యొక్క ధృవీకరణకు లోబడి అమ్మకం ఉంటుంది. స్థిరాస్తికి సంబంధించి, సఫలీకృత బిడ్డరు / కొనుగోలుదారు వెంటనే, ధరావత్తుతో సహా ధర / బిడ్ సొమ్ములో 25%ను అధీకృత అధికారికి డిపాజిట్ చేయవలెను. ఆవిధంగా డిపాజిట్ చేయని పక్షంలో ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. మిగిలిన 75% సొమ్మును కొనుగోలుదారు స్థిరాస్తి యొక్క అమ్మకం ధృవీకరించబడిన తేది నుండి 15 రోజులలోపు డిపాజిట్ చేయవలెను. నిర్దేశిత వ్యవధిలోపు సదరు సొమ్మును చెల్లించనట్లయితే, అప్పటికే డిపాజిట్ చేయబడిన సొమ్ము జప్తు చేసుకోబడుతుంది మరియు ఆస్తిని తిరిగి విక్రయించే హక్కు బ్యాంకుకు కలదు. **ఆసక్తిగల పార్టీలు ఆస్తిని ది.22-03-2024 న ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును.** అమ్మకం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ప్రభుత్వానికి చెల్లించదగు అన్ని చట్టపరమైన బకాయిలు, పన్నులు, ఎక్సైజ్ డ్యూటీతో సహా స్టాంప్ డ్యూటీ, ఛార్జీలు, విజయవంతమైన బిడ్డరు/కొనుగోలుదారే భరించవలెను. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్ సైట్ నందు ఉంచబడిన నియమనిబంధనల ప్రకారము **ఆస్తి ఎక్కడ ఎలావున్నది మరియు అక్కడ అలాగే** అను పద్ధతిపై విక్రయించబడును. అమ్మకమునకు సంబంధించి బ్యాంకువారిదే తుది నిర్ణయము. దీనిని ఎవరు ప్రశ్నించుటకు వీలులేదు. **ఎటువంటి కారణములు చూపకుండానే అమ్మకమును రద్దుచేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకుకు అధికారము కలదు.**

### స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కారంపూడి మండలం, చినగార్లపాడు గ్రామపంచాయతీ, చినగార్లపాడు గ్రామము, డి.నెం.1-137 నందు ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బజారు; **పడమర:** మాడిశెట్టి రామారావు; **ఉత్తరం:** బొమ్మిరెడ్డి వెంకట నర్సిరెడ్డి; **దక్షిణం:** తాలిశెట్టి వెంకటేశ్వర్లు. **ఈ హద్దుల మధ్యలోని 193.60 చ॥గ॥ లేదా 162.62 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము మాత్రమే.**

పైన పేర్కొనబడిన ఆస్తిని ఈ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఈ-వేలము వేయబడును.

| | |
|---|---|
| పేరు | : మెస్సర్స్ 4క్లోజర్ |
| అడ్రస్ | : **605ఎ, 6వ అంతస్తు, మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్-500038.** |
| ఈ-వేలము పోర్టల్ | : **info@bankauctions.in** |
| హెల్ప్‌లైన్ నెంబర్లు | : +91- 8142000064, 8142000062, 8142000066 మరియు ల్యాండ్ లైన్: 040-23736405 |
| హెల్ప్‌లైన్ ఈమెయిల్ ఐడి | : **info@bankauctions.in, prakash@bankauctions.in** |

ఈ-వేలమునకు సంబంధించిన ఇతర వివరములకు మరియు ఈ-వేలము బిడ్‌ఫామ్, డిక్లరేషన్ ఫామ్ మరియు పూర్తి నియమ మరియు నిబంధనలకు **చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, పెదకొదమగుండ్ల బ్రాంచ్, (ఫోన్: 9390478342)** నందు సంప్రదించగలరు మరియు **1) www.cggb.in, 2) https://bankauctions.in**ను కూడా సందర్శించవచ్చును.

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) తనఖాదారు(లు) కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9 క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : పెదకొదమగుండ్ల
తేది : **27-02-2024**

సం/- అధీకృత అధికారి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
పెదకొదమగుండ్ల బ్రాంచి, పెదకొదమగుండ్ల